మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

ఘనంగా నిర్వహిస్తున్న ఉగాది మహోత్సవాలు



3లో..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర    సంపుటి : 08    సంచిక : 246    గురువారం    19 - 03 - 2026    పేజీలు: 8    వెల: 4

## సీఎం పదవి ఆఫర్‌ను తిరస్కరించిన విజయ్

- తమిళ రాజకీయాల్లో సంచలనం!



చెన్నై, మార్చి 18, 2026 ,మన గళం : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. టీవీకే అధినేత, ప్రముఖ నటుడు విజయ్‌కు ఒక జాతీయ పార్టీ ఏకంగా 2 లో..

## రాజకీయాల్లో పదవీ విరమణ ఉండదు

- రాజ్యసభ వీడ్కోలు సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు!



న్యూఢిల్లీ, మార్చి 18, 2026, మన గళం : రాజకీయ ప్రస్థానంలో పదవీ విరమణ అనేది కేవలం ఒక సాంకేతిక ప్రక్రియ మాత్రమేనని, ప్రజా సేవలో ఎప్పుడూ విరామం 2 లో..

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్



2 లో..

- స్వచ్ఛందంగా వెళ్తే రూ. 2.40 లక్షల బోనస్!


## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం




- ముడసర్లోవలో ప్రధాన కార్యాలయ నిర్మాణం
- తాత్కాలికంగా 'ది డెక్' భవనం నుంచి పాలన
- రైల్వే ప్రాజెక్టులకు భారీ నిధుల కేటాయింపు

ఢిల్లీ, మార్చి 18, మన గళం : విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న దక్షిణ తీర రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో మాట్లాడిన ఆయన, విశాఖలో ముడసర్లొవ వద్ద జోన్ ప్రధాన కార్యాలయం 2 లో..

## పోలవరం ప్రారంభానికి ముందే నిర్వాసితులకు న్యాయం







+ నిర్వాసితులకు రూ.226 కోట్ల పరిహారం అందజేత
+ రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్ట్
+ పూర్తి కోసం మరో రూ.5 వేల కోట్లు అవసరం



అమరావతి, మార్చి 18,మన గళం: పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులకు పారదర్శకంగా పరిహారం చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రాజెక్ట్ ప్రారంభానికి ముందే నిర్వాసితులందరికీ పూర్తి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. 2 లో..

## అల్పపీడన ప్రభావం.. ఏపీలో భారీ వర్షాల హెచ్చరిక

- మూడు రోజుల పాటు వర్షాల సూచన
- పలు జిల్లాల్లో ఉరుములు, ఈదురుగాలులు
- మామిడి పంటకు నష్టం భయం

విశాఖపట్నం, మార్చి 18 ,మన గళం : అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా ఉరుములు, 2 లో..



## త్రిషతో భేటీపై చర్చలు.. తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు

- అమిత్ షాతో భేటీపై రాజకీయ ఊహాగానాలు
- టీవీకేభాజపా పొత్తుపై చర్చలు
- సినిమా రంగం నుంచి రాజకీయాల దిశగా అడుగులా?





డెస్క్, మార్చి 18,మన గళం: తమిళనాడు రాజకీయాల్లో తాజాగా చోటుచేసుకుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రముఖ నటి త్రిష కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ అయినట్లు వార్తలు రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. ఈ భేటీ వెనుక రాజకీయ కారణాలున్నాయా అనే అంశంపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 2 లో..

## సీఎం పదవి ఆఫర్‌ను తిరస్కరించిన విజయ్

ముఖ్యమంత్రి పదవిని ఆఫర్ చేసిందనే వార్త ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ విషయాన్ని టీవీకే కీలక నేత అధవ్ అర్జున స్వయంగా వెల్లడించారు. సదరు జాతీయ పార్టీ తొలుత 50 సీట్లు ఇస్తామని ప్రతిపాదించి, ఆ తర్వాత ఆ సంఖ్యను 90కి, చివరికి సగం సీట్లకు పెంచుతూ విజయ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు సిద్ధపడిందని ఆయన పేర్కొన్నారు. అయితే, పదవుల కోసం విజయ్ ఢిల్లీ ముందు తలవంచబోరని, ఆ ఆఫర్‌ను ఆయన సున్నితంగా తిరస్కరించారని అర్జున స్పష్టం చేశారు. ఆ జాతీయ పార్టీ పేరును ఆయన బహిరంగంగా వెల్లడించకపోయినప్పటికీ, అది బీజేపీయేనని రాజకీయ వర్గాల్లో బలంగా ప్రచారం జరుగుతోంది.

వచ్చే నెలలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని విజయ్ ఇప్పటికే స్పష్టం చేశారు. డీఎంకేను ఓడించడమే లక్ష్యంగా జాతీయ పార్టీలు విజయ్ మద్దతు కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ, ఆయన మాత్రం ఎవరితోనూ పొత్తు పెట్టుకోకూడదని నిర్ణయించుకున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో టీవీకే అభ్యర్థుల జాబితా విడుదలయ్యే అవకాశం ఉంది. సమాచారం ప్రకారం.. విజయ్ పెరంబూర్ నియోజకవర్గం నుండి పోటీ చేయనుండగా, కీలక నేతలు ఎన్. ఆనంద్ టీ నగర్ నుండి, అధవ్ అర్జున విల్లివక్కం నుండి బరిలోకి దిగనున్నారు. ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. సూపర్ స్టార్ విజయ్ రాజకీయ రంగప్రవేశం తమిళ ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## రాజకీయాల్లో పదవీ విరమణ ఉండదు

ఉండదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యుల వీడ్కోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సభను వీడుతున్న వారు సమాజ శ్రేయస్సు కోసం తమ వంతు కృషిని నిరంతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో జరిగిన సుదీర్ఘ చర్చలు, విభిన్న అభిప్రాయాలు అన్నీ భారత ప్రజాస్వామ్య బలాన్ని చాటుతాయని ఆయన పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్క సభ్యుని అనుభవం ఎంతో విలువైనదని, ఆ అనుభవ పాఠాలు ఎన్నటికీ వృధా కావని మోదీ భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన ఎంపీలు.. హెచ్‌డీ దేవెగౌడ, శరద్ పవార్, మల్లికార్జున ఖర్గే వంటి సీనియర్ నేతల నుండి ఎన్నో విషయాలు నేర్చుకోవాలని ప్రధాని సూచించారు. దశాబ్దాల కాలం పాటు పార్లమెంటరీ సేవలో గడిపిన వీరి జీవితాలు యువ నాయకులకు మార్గదర్శకాలని ఆయన కొనియాడారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనదైన శైలిలో చమత్కరిస్తూ.. దేవెగౌడ గారితో తనకున్న 54 ఏళ్ల అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. "ఆయన మమ్మల్ని ప్రేమించి, మోదీని పెళ్లి చేసుకున్నారు" అని ఖర్గే అనడంతో సభలో నవ్వులు పూశాయి. రాజకీయాల్లో ఉన్నవారు అలసిపోరని, దేశం కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటారని ఖర్గే అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో 26 మంది ఏకగ్రీవంగా ఎన్నికవ్వగా, మిగిలిన స్థానాలకు పోలింగ్ ద్వారా అభ్యర్థులు విజయం సాధించారు.

## అక్రమ వలసదారులకు ట్రంప్ భారీ ఆఫర్

వాషింగ్టన్, మార్చి 18, 2026, మన గళం : అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వలసదారులను సాగనంపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఒక సంచలన వ్యూహాన్ని అమలులోకి తెచ్చింది. బలవంతపు బహిష్కరణల కంటే, వలసదారులు తమంతట తాముగా దేశం విడిచి వెళ్లేలా ప్రోత్సహించేందుకు భారీ 'ఎగ్జిట్ బోనస్'ను ప్రకటించింది. ఈ పథకం కింద స్వచ్ఛందంగా వెనుదిరిగే వారికి 2,600 డాలర్లు (సుమారు రూ. 2.40 లక్షలు) నగదు ప్రోత్సాహకంతో పాటు, వారి స్వదేశాలకు వెళ్లే విమాన ప్రయాణ ఖర్చులను కూడా అమెరికా ప్రభుత్వమే భరించనుంది. ట్రంప్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా గతంలో ఉన్న 1,000 డాలర్ల బోనస్‌ను ఇప్పుడు 2,600 డాలర్లకు పెంచడం గమనార్హం. ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు 'సీబీపీ హోమ్' అనే ప్రత్యేక యాప్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా నమోదు చేసుకున్న వారిని బలవంతపు బహిష్కరణ జాబితా నుండి తొలగిస్తారు. ఒక వలసదారుడిని అరెస్ట్ చేసి పంపడానికి ప్రభుత్వానికి సుమారు 18,245 డాలర్లు ఖర్చవుతుండగా, ఈ స్వచ్ఛంద పథకం ద్వారా కేవలం 5,100 డాలర్లతోనే పని పూర్తవుతుందని, దీనివల్ల పన్ను చెల్లింపుదారుల సొమ్ము భారీగా ఆదా అవుతుందని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం పేర్కొంది. అయితే, ఈ అవకాశాన్ని వదులుకునే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, అరెస్ట్ చేసి పంపితే మళ్లీ అమెరికాలో అడుగుపెట్టే అవకాశం ఉండదని సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ విధానం ద్వారా సుమారు 22 లక్షల మంది అమెరికాను వీడినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

## పోలవరం ప్రారంభానికి ముందే నిర్వాసితులకు న్యాయం

పోలవరం ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసితులతో బుధవారం సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా రూ.226 కోట్ల చెక్కును నిర్వాసితులకు అందజేశారు. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి లాంటి ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం, తాగునీరు, పరిశ్రమలకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. మొత్తం 21 నెలల కాలంలో 26,149 మంది నిర్వాసితులకు రూ.1,943.53 కోట్లు చెల్లించామని తెలిపారు. ప్రాజెక్ట్ నిర్మాణం రెండు దశలుగా కొనసాగుతోందని చెప్పారు. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని వివరించారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణం కోసం రూ.3.5 లక్షలు, ఇంటి స్థలం కోసం రూ.2 లక్షలు చెల్లిస్తున్నామని తెలిపారు. ప్రాజెక్ట్ కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా పనులు చేపడుతోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కావడానికి ఇంకా సుమారు రూ.5 వేల కోట్లు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు. గతంలో నిర్మించిన డయాఫ్రం వాల్ దెబ్బతినడంతో మళ్లీ వెయ్యి కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టామని చెప్పారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పనులు పూర్తవుతాయని తెలిపారు. గోదావరి



పుష్కరాల నిర్వహణకు ముందే పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. నిర్వాసితులను దళారులు మోసం చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ, నిర్వాసిత యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కూడా అందిస్తామని ప్రకటించారు.

## విశాఖ రైల్వే జోన్ కార్యకలాపాలు త్వరలో ప్రారంభం

నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైల్వే శాఖకు అప్పగించిందని వెల్లడించారు. దీంతో జోన్ ఏర్పాటుకు సంబంధించిన పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. విశాఖపట్నంలోని ముడసర్లోవ వద్ద 52.2 ఎకరాల భూమిని 2024 ఆగస్టులో రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖకు అందజేసిందని మంత్రి వివరించారు. దక్షిణ తీర రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రూ.106.89 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 2025 జనవరిలో ఈ జోన్‌కు శంకుస్థాపన జరిగిందని, ప్రస్తుతం ప్రధాన కార్యాలయ భవన పునాది పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. జోన్ కార్యకలాపాలను ప్రారంభించేందుకు తాత్కాలికంగా విశాఖలోని వీఎంఆర్‌డీఏ భవనం 'ది డెక్' సిద్ధంగా ఉన్నట్లు మంత్రి చెప్పారు. ప్రధాన కార్యాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు అక్కడి నుంచే పరిపాలన నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే జోన్‌కు సంబంధించిన అధికారిక కార్యకలాపాలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. రైల్వే జోన్ నిర్వహణ కోసం జనరల్ మేనేజర్ సహా ఉన్నతాధికారుల నియామక ప్రక్రియను కూడా పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే అభివృద్ధికి కేంద్రం పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.70,232 కోట్ల విలువైన 39 రైల్వే ప్రాజెక్టులు కొనసాగుతున్నాయని వివరించారు. అలాగే ఎర్రుపాలెంఅమరావతినంబూరు కొత్త రైల్వే లైన్ కోసం రూ.2047 కోట్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. విజయవాడగూడూరు మూడో లైన్, గుంతకల్‌గుంటూరు డబ్లింగ్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు.

## అల్పపీడన ప్రభావం.. ఏపీలో భారీ వర్షాల హెచ్చరిక



మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విశాఖపట్నం కేంద్రంగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ నుంచి దక్షిణ అంతర కర్ణాటక మీదుగా తమిళనాడు వరకు అల్పపీడన ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రభావంతో ఆగ్నేయ, నైరుతి దిశల నుంచి గాలులు బలంగా వీస్తాయని తెలిపింది. దీని కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. రాబోయే మూడు గంటల్లో అమలాపురం, తణుకు, రాజోలు, భీమవరం, గుడివాడ, గన్నవరం, మచిలీపట్నం ప్రాంతాలతో పాటు అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, నంద్యాల మరియు ఏలూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ఏలూరు జిల్లాలోని నూజివీడు ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నట్లు సమాచారం. ఈ వర్షాల ప్రభావంతో వ్యవసాయ రంగంపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఏలూరు జిల్లా పరిసర ప్రాంతాల్లో సుమారు 35 వేల హెక్టార్లలో సాగు చేస్తున్న మామిడి పంటకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఈదురుగాలుల కారణంగా మామిడి పూతలు రాలిపోవడంతో పాటు పిందెలు నేలపై పడిపోతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ సూచించింది. ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపింది. చెట్ల కింద నిలబడకూడదని, ప్రయాణాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులను అప్రమత్తం చేసింది.

## త్రిషతో భేటీపై చర్చలు.. తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు



తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే పార్టీ మరియు భాజపా మధ్య పొత్తు గురించి చర్చలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ రెండు పార్టీల మధ్య భవిష్యత్ రాజకీయ వ్యూహాలపై చర్చించడానికి మధ్యవర్తిత్వం జరిగిందా అనే ప్రశ్నలు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే త్రిషతో జరిగిన భేటీ పూర్తిగా రాజకీయ పరమైనదేనా అనే విషయంలో ఇప్పటివరకు స్పష్టత లేదు. కొందరు విశ్లేషకులు ఇది సాధారణ మర్యాదపూర్వక సమావేశం కావచ్చని చెబుతుండగా, మరికొందరు తమిళనాడు రాజకీయాల్లో కొత్త కూటమి ఏర్పాటుకు సంకేతమా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు తమిళనాడులో సినిమా రంగానికి రాజకీయాలతో ఉన్న అనుబంధం గతంలోనూ కనిపించింది. పలువురు సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి ప్రవేశించిన ఉదాహరణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో త్రిష భేటీ కూడా రాజకీయ చర్చలకు దారితీసింది. అయితే ఈ సమావేశం వెనుక అసలు కారణం ఏమిటన్నది అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.

## జాతీయ మహిళా కమిషనర్ చైర్ పర్సన్ కు స్వాగతం పలికిన నంద్యాల జిల్లా ఎస్పీ

మనగళం శ్రీశైలం : నంద్యాల జిల్లాలోని శ్రీశైలం పర్యటన నిమిత్తం విచ్చేసిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ విజయ కిషోర్ రహత్కర్ గారిని నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్ ఖూా గారు శ్రీశైలంలోని భ్రమరాంబ అతిధి గృహం నందు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.





## దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడుతున్న రూరల్ సీఐ మంజునాథ్





- దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి

మన గళం బనగానపల్లె : దివ్యాంగులు జీవితంలో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని బనగానపల్లె రూరల్ సిఐ మంజునాథ్ వికలాంగుల సభను ఉద్దేశించి వికలాంగులకు తెలియజేశారు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల సమాజంలోని వ్యక్తులు సానుకూలంగా దయతో మెలగాలే గాని వారిని కించపరిచే విధంగా మాట్లాడకూడదని ఆయన ఆ ఇతరులకు తెలియజేశారు దేవుడు వీరికి అవయవాల లోపం ఉంది కానీ వీళ్లు ముందుకు వెళితే అన్ని విజయాలే వర్తిస్తాయని ఆయన దివ్యాంగులను ఉద్దేశించి మాట్లాడారు జిల్లా దివ్యాంగ జేఏసీ అధ్యక్షులు అందనం దేవరాజు మాట్లాడుతూ సుదీర్ఘ దివ్యాంగుల పోరాట ఫలితంగా ఒక్కొక్క డిమాండ్ ను దివ్యాంగులు నెరవేర్చుకుంటున్నారని ఇది రాబోవు రోజుల్లో దివ్యాంగులకు అన్ని శుభ పరిణామాలే ఉంటాయని ఆయన తెలియజేశారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో త్వరలో దివ్యాంగులకు రిజర్వేషన్లు కూడా వర్తింపజేసే విధంగా కూటమి ప్రభుత్వము ముందుకు వెళుతుందని ఈ విషయంలో దివ్యాంగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కూడా ఆయన చెప్పారు త్వరలో దివ్యాంగులకు మూడు సెంట్ల స్థలం విషయంలో కూడా కూటమి ప్రభుత్వం ఆలోచిస్తుందని కూడా ఆయనే తెలియజేశారు రాబోవు రోజుల్లో దివ్యాంగులు సుదీర్ఘ పోరాటానికి సిద్ధంగా ఉండాలని కూడా తెలియజేశారు ఈ కార్యక్రమంలో దివ్యాంగ ప్రధాన కార్యదర్శి చెన్నయ్య దివ్యాంగుల జిల్లా నాయకుడు రామన్న మండల నాయకులు అజీజు గోపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెంచికలపాడు పాఠశాలలో అమలు అవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజకవర్గం లోని పెంచికలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పరిశీలించారు ఈ సందర్భంగా విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే వారికి అందుతున్న భోజన నాణ్యత, మెనూ, వడ్డింపు విధానం గురించి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటం, మంచి విద్య పొందటం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న ఈ పథకం సక్రమంగా అమలవ్వాలని, భోజనం తయారీ నుంచి వడ్డింపు వరకు ప్రతి దశలో పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే సూచించారు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలిగిన సహించే ప్రసక్తి లేదని వారిని కఠినంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ప్రతి విద్యార్థికి మెనూ ప్రకారం పోషకాహారం అందేలా అధికారులు, సిబ్బంది కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆదేశించారు

## నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను ఆపాలి సిపిఎం




మన గళం గూడూరు: కర్నూలు జిల్లాలోని కోడుమూరు నియోజకవర్గం లో నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను నిలపడం లేదని, బస్సులను నిలుపే విధంగా చర్యలు తీసుకోవాలని నాగలాపురం సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కర్నూలు జిల్లా ప్రజా రవాణా అధికారి (=ుజ,=వీ) కార్యాలయంలో అధికారులకు సిపిఎం నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే, మోహన్, నాగలాపురం కార్యదర్శి రవి అయ్యన్న ప్రతాప్ లు మాట్లాడుతూ

నాగలాపురం గ్రామంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర అనేక సంవత్సరాలుగా బస్ షెల్టర్ దగ్గర బస్సులు ఆగేవని, బస్టాండ్ తో పాటు సుంకలా పరమేశ్వరి గుడి ముఖ ద్వారం దగ్గర కూడా బస్సులు ఆగేవని, ఈ మధ్యకాలంలో నూతనంగా బస్ షెల్టర్ను ఆర్టీసీ వారు నిర్మించారానీ, కానీ ఈ మధ్యకాలంలో ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులు నిలపకుండగా వెళుతున్నాయని, కేవలం ముఖ ద్వారం దగ్గర మాత్రమే బస్సులను నిలుపుతున్నారని,, అక్కడే ప్రయాణికులను బస్సులో ఎక్కించుకోవడం దించడం చేస్తున్నారని, బస్టాండ్ పరిసరాల్లో ఉన్నటువంటి ప్రజలు ప్రయాణం చేయాలంటే ముఖ ద్వారం దగ్గరకు వచ్చి బస్సు ఎక్కడానికి ఇబ్బందులు పడుతున్నారని, అందులో ముసలి వారు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారని, బస్టాండ్ పరిసరల ప్రజలు బస్టాండులో బస్సులో నిలపాలని బస్సు డ్రైవర్లను మొరపెట్టుకున్న బస్సు డ్రైవర్లు స్పందించడం లేదని ప్రజలు సిపిఎం పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా జిల్లా ఆర్టీసీ అధికారులు స్పందించి నాగలాపురం గ్రామంలోని ఆర్టీసీ బస్ షెల్టర్ దగ్గర బస్సులను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని, ఆయన అన్నారు అనంతరం వినతి పత్రాన్ని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో డి పి టి ఓ శ్రీనివాసులుకు అందజేయడం జరిగింది, కార్యక్రమంలో నాగలాపురం సిపిఎం నాయకులు సత్యాలు, శేఖర్, సుంకన్నలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహిస్తున్న ఉగాది మహోత్సవాలు



మనగళం శ్రీశైలం : ఉగాది మహోత్సవాల సందర్భముగా మూడవ రోజైన నేడు (18.03.2026) శ్రీస్వామిఅమ్మవార్లకు ప్రత్యేక్యపూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత స్వామివారి యాగశాలలో చండీశ్వరపూజ, మండపారాధనలు, లోక కల్యాణం కోసం జపానుష్ఠానాలు, రుద్రహోమం నిర్వహించబడ్డాయి. అదే విధంగాఉదయం అమ్మవారియాగశాలలో చండీహోమం జరిపించబడింది. ఉత్సవములో భాగంగా అమ్మవారికి విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు చేయడం జరిగింది.కాగా సాయంత్రం 5.30గంటలకు సాయంకాల పూజలు,జపానుష్ఠానములు జరిపించబడుతాయి.

ప్రభోత్సవం : ఉగాదిమహోత్సవాలలో భాగంగా ఈ రోజు సాయంకాలం గం.5.30లకు శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం నిర్వహించబడుతుంది. రథోత్సవంలో రథానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు బంతి, చేమంతి, గులాబీ, సుగంధాలు, కనకాంబరాలు మొదలైన 11 రకాల పుష్పాలతో పుష్పాలంకరణ చేయడం జరుగుతుంది.

నందివాహన సేవ : ఈ మహోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా ఈ రోజు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు నందివాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను నందివాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి, తరువాత గ్రామోత్సవం జరిపించబడుతుంది. నందివాహనాధీశులైన శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించడం వలన చేపట్టిన పనులలో విజయం లభిస్తుందని, భోగభాగ్యాలు కలుగుతాయని చెప్పబడుతోంది.

మహాసరస్వతి అలంకారం : ఉగాదిమహోత్సవాలలో చేయబడుతున్న అలంకారాలలో భాగంగా ఈ రోజు సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని మహాసరస్వతి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. చతుర్భుజాలు కలిగి ఉండి, వీణ, అక్షమాల పుస్తకాన్ని ధరించిన ఈ దేవిని దర్శించడం వలన విద్యాప్రాప్తితో పాటు అభీష్టాలు సిద్ధిస్తాయని చెప్పబడుతోంది. అదే విధంగా గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కుణిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

అగ్నిగుండ ప్రవేశం : ఈ రోజు రాత్రి గం.10.00లకు శివదీక్షా శిబిరాల వద్ద కన్నడ భక్తులచే అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం నిర్వహింపబడుతుంది. వీరాచార సంప్రదాయాన్ని అనుసరించి జరిపే ఈ కార్యక్రమానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. అగ్నిగుండ ప్రవేశానికి ముందు వీరాచార విన్యాసాలు జరుగనున్నాయి. కర్ణాటకకు చెందిన వీరశైవ భక్తులు వీరభద్రవచనాలను పఠిస్తూ, ప్రత్యేక వేషధారణలతో, వివిధ వాయిద్యాల నడుమ విన్యాసాలు చేయనున్నారు. వీరిని పురవంతులు అని పిలుస్తారు

## శ్రీశైలంలో 60 మద్యం బాటిళ్ల స్వాధీనం



మనగళం శ్రీశైలం : శ్రీశైలంలో ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శ్రీశైలం దేవస్థాన పరిసర ప్రాంతాలైన కొత్తపేట, మేకల బండ పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించినట్లు నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు నాయక్ తెలిపారు. తనిఖీలలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రానికి చెందిన 60 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మద్యం అక్రమ రవాణా, విక్రయాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ముందస్తు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సురవరం వీరా రెడ్డి

మన గళం : తెలుగు నూతన సంవత్సరం శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సురవరం వీరా రెడ్డి దోర్నాల మండల ప్రజలకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో, సుఖసంతోషాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభకృత్ నామ సంవత్సరంలో ప్రతి ఇంటా సుఖశాంతులు నెలకొని, రైతులు, కార్మికులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని కోరుకున్నారు. రాష్ట్రం, దేశం మరింత ప్రగతి సాధించాలని, ప్రజల జీవితాల్లో సంతోషం, శ్రేయస్సు నిండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యం

**– జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు శ్రీమతి విజయ రహత్కర్ – జిల్లాలో సమస్యలపై కట్టుదిట్టమైన చర్యలు**
**– గత ఏడాదితో పోలిస్తే కేసులు తగ్గినట్లు వెల్లడి – జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**




మనగళం శ్రీశైలం : మహిళా సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు విజయ రహత్కర్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయం లోని మీటింగ్ హాల్ నందు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మహిళా కమిషన్ అధ్యక్షురాలు మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ చెప్పిన "సమాజ పురోగతిని మహిళల అభివృద్ధితోనే అంచనా వేయాలి" అనే సూక్తిని ప్రస్తావిస్తూ, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా 550 జిల్లాల్లో 'మహిళా జనసునావి' కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు జిల్లాల్లో విజయవంతంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా గృహ హింస, బలవంతపు శ్రమ, వృద్ధ మహిళలపై దౌర్జన్యాల వంటి అంశాలపై నేరుగా ఫిర్యాదులను స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2022 ఏప్రిల్ 4న ఏర్పడిన నంద్యాల జిల్లా పరిపాలన, ఆర్థిక మరియు సామాజిక రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. 2025 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 20.27 కోట్లకు పైగా డిజిటల్ లావాదేవీలు నమోదై, వాటి విలువ రు.1.09 లక్షల కోట్లకు చేరినట్లు తెలిపారు. వ్యవసాయ రంగంలో డిఏపి ఎరువుల వినియోగంలో దేశంలో అగ్రస్థానంలో నిలవడం విశేషమని పేర్కొన్నారు. ఈ విజయాల్లో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు.

శ్రీశైలం ప్రాధాన్యత : శ్రీశైలం దేవస్థానం వద్ద ఉగాది సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివస్తారని, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వారి ఆత్మవిశ్వాసానికి నిదర్శనమని తెలిపారు. శక్తిపీఠం మరియు జ్యోతిర్లింగం ఒకేచోట ఉండటం "శివ–శక్తి ఏకరూపం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలపై నేరాల్లో 4.4 శాతం తగ్గుదల నమోదవడం సానుకూల పరిణామమని తెలిపారు. 'శక్తి టీమ్', 'స్త్రీ శక్తి' పథకాలు ద్వారా మహిళలకు భద్రత, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా కోట్లాది ప్రయాణాలను సులభతరం చేసినట్లు పేర్కొన్నారు. 'ఆపరేషన్ [illegible]' ద్వారా వేలాది అదృశ్య మహిళలు, బాలికలను గుర్తించినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గర్భిణీల కోసం 35 బర్త్ వెయిటింగ్ రూమ్‌ల నిర్మాణం, మహిళల ఉపాధి కోసం "వర్క్ ఫ్రం హోమ్" పథకం అమలు వంటి చర్యలను వివరించారు. మహిళలు, బాలికలు అదృశ్యమవుతున్న కేసులు, సోషల్ మీడియాలో అసభ్య వ్యాఖ్యలు, ఏజెన్సీ ప్రాంతాల్లో బాల్య గర్భధారణలు పెరుగుతున్న అంశాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఇటువంటి ఘటనలు సమాజానికి హెచ్చరికగా పరిగణించాలని సూచించారు. మహిళా భద్రత, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఆంగన్‌వాడీ, ఆరోగ్య, విద్యా శాఖల సమన్వయంతో బాలికల ఆరోగ్యం, పోషణపై దృష్టి సారించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ప్రోత్సాహం, బాల్య వివాహాలు, గర్భధారణ నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వన్ స్టాప్ సెంటర్, 181 హెల్ప్‌లైన్ సేవలను మరింత బలోపేతం చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. గృహ హింస నిరోధక చట్టం–2005పై విస్తృత ప్రచారం చేపట్టి, రక్షణ అధికారుల నియామకాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమం అంశాల్లో సమగ్ర చర్యల ద్వారా నంద్యాల జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని అధ్యక్షురాలు ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల వంటి వ్యవసాయాధారిత జిల్లాల్లో మహిళల భద్రతకు 'లోకల్ కమిటీ'లు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ఏర్పాటు చట్టపరంగా తప్పనిసరని పేర్కొన్నారు. గృహ హింస చట్టం అమలులో భాగంగా రక్షణ అధికారులను నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశాలను గుర్తుచేస్తూ, బాధిత మహిళలకు సమయానుకూల సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, పని ప్రదేశాల్లో మహిళలకు న్యాయం జరిగేలా లైంగిక వేధింపుల నిరోధక చట్టం ([illegible]) కింద కమిటీలు చురుగ్గా పనిచేయడం అవసరమని వివరించారు. మహిళా భద్రత విషయంలో పోలీసు విభాగం అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఫిర్యాదుపై సున్నితంగా మరియు వేగంగా స్పందించాలని కోరారు. 'శక్తి టీమ్స్' పనితీరును మరింత మెరుగుపరుస్తూ గ్రామీణ స్థాయిలో కూడా వాటి ఉనికిని పెంచాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా పర్యవేక్షణను బలోపేతం చేయడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పోక్సో మరియు గృహ హింస కేసుల్లో త్వరితగతిన విచారణ జరిపి బాధితులకు త్వరగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు మరియు చట్టాల అమలులో ఎటువంటి ఆటంకాలు లేకుండా మహిళల అభివృద్ధిని సాధించడమేనని తెలిపారు. నంద్యాల జిల్లా ఇప్పటివరకు మంచి పనితీరును కనబర్చిందని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని మహిళా కమిషన్ అధ్యక్షురాలు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లా పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి విడిపోయి నంద్యాల జిల్లా ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. ఈ జిల్లాలో ఒక పార్లమెంటరీ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు తెలిపారు. భౌగోళికంగా ప్రాధాన్యం కలిగిన శ్రీశైలం క్షేత్రం నల్లమల అరణ్యాల మధ్య, కృష్ణా నది తీరాన విరాజిల్లుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రసిద్ధి చెందిందని చెప్పారు. అక్టోబర్ 16న భారత ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలాన్ని సందర్శించడం ద్వారా ఈ ప్రాంతానికి భక్తులు, పర్యాటకుల రాక గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు.

మహిళా, శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి : జిల్లాలో మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాల అమలుపై చీజిఓ ప్రతినిధి శైలజ సమీక్ష నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేస్తోందని, ఈ కృషిని శైలజ గారు అభినందించినట్లు చెప్పారు. కౌమార దశలో ఉన్న బాలికల ఆరోగ్యం, సాధికారత కోసం "కిషోరీ బాలిక వికాసం" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే, జిల్లాలో 1663 అంగన్‌వాడీ కేంద్రాలు కార్యకలాపాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నాయని తెలిపారు. పిల్లల్లో స్టంటింగ్, వేస్టింగ్ సమస్యలను తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. మహిళల రక్షణకు మౌలిక వసతులు : జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహిళల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు కీలక విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనాథ, నిరాశ్రయ పిల్లల కోసం శిశు గృహం ఏర్పాటు చేసామన్నారు. బాలల రక్షణ కోసం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు తక్షణ సహాయం అందించేందుకు వన్ స్టాప్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక, ఉద్యోగినుల కోసం జిల్లాకు రెండు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరయ్యాయని, ప్రస్తుతం అద్దె భవనాల్లో కార్యకలాపాలు ప్రారంభించి, త్వరలో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించామని అధికారిణి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే కేసుల సంఖ్య 722 నుండి 500కు తగ్గి గణనీయమైన తగ్గుదల నమోదైందని చెప్పారు. జూన్ 24 తర్వాత వివాహాలు అధికంగా జరిగే అవకాశముండటంతో, అన్ని ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుని మరింత కఠినంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కేవలం కౌన్సెలింగ్ ద్వారా ఆశించిన ఫలితాలు రావడం లేదని, అందువల్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వంటి కఠిన చర్యలు కూడా అమలు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ జిల్లా ఏర్పాటైనప్పటి నుండి మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పలు సమర్థవంతమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు జిల్లాలోని మొత్తం 40 పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక మహిళా హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రతి సోమవారం ప్రత్యేక పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్ ([illegible]) నిర్వహిస్తూ మహిళల సమస్యలను వేగంగా పరిష్కరించే చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వుమెన్ పోలీస్ స్టేషన్‌లో ఇద్దరు సీఐలు, ఇద్దరు ఎస్సైలు మరియు 20 మంది సిబ్బంది సేవలందిస్తున్నట్లు ఎస్పీఇటీవల సంవత్సరాల్లో మహిళలపై జరిగే నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి కనిపిస్తోందన్నారు. 2024తో పోలిస్తే 2025లో మహిళలపై నేరాలు సుమారు 10 శాతం తగ్గగా, ముఖ్యంగా అత్యాచార కేసులు 60 శాతం వరకు తగ్గాయన్నారు. జిల్లాలో శక్తి బృందాలు ([illegible]) కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. మొత్తం ఆరు బృందాలు పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో పర్యటిస్తూ మహిళా రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదనంగా, నేరాలు జరిగే అవకాశమున్న హాట్‌స్పాట్ ప్రాంతాల్లో నిరంతర పెట్రోలింగ్ నిర్వహిస్తూ అప్రమత్తత పెంచుతున్నామన్నారు.





మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

## పితృత్వానికి మరియు కష్టపడే తత్వానికి నిదర్శనం

ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సంప్రదాయంలో సెయింట్ జోసెఫ్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. పవిత్ర గ్రంథం ప్రకారం దైవకుమారుడిని పెంచిన తండ్రిగా, మరియమ్మ భర్తగా జోసెఫ్ గుర్తింపు పొందారు. ఆయనను కష్టపడే తత్వానికి, వినయానికి మరియు పితృత్వానికి నిదర్శనంగా భక్తులు కొలుస్తారు. ప్రతి ఏటా మార్చి 19వ తేదీన ఈ వేడుకను ఘనంగా నిర్వహిస్తారు. ప్రార్థనా మందిరాలలో ప్రత్యేక కార్యక్రమాలతో పాటు, కుటుంబ సభ్యులందరూ కలిసి విందులలో పాల్గొనడం ఈ రోజు ప్రత్యేకత. మార్చి మాసంలో వచ్చే ఈ పండుగ వసంత కాలపు రాకను కూడా సూచిస్తుంది. ఆధ్యాత్మికంగా ఈ రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ప్రాచీన కాలం నుండి వస్తున్న ఆచారం. ముఖ్యంగా ఇటలీ, స్పెయిన్ వంటి దేశాలలో ఈ రోజును తండ్రుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఒక ఆదర్శవంతమైన తండ్రిగా తన బాధ్యతలను నిర్వహించిన తీరుకు గౌరవంగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. ఈ రోజున పిల్లలు తమ తండ్రులకు కానుకలు ఇచ్చి, వారి పట్ల ఉన్న ప్రేమను చాటుకుంటారు. అనేక చోట్ల సామూహిక విందులు ఏర్పాటు చేసి, పేదలకు ఆహారాన్ని పంపిణీ చేయడం ద్వారా జోసెఫ్ చూపిన దయాగుణాన్ని స్మరించుకుంటారు. తండ్రి అంటే కేవలం పోషకుడు మాత్రమే కాదని, కుటుంబానికి రక్షణ కవచం అని ఈ రోజు చాటిచెబుతుంది. ఈ వేడుకలు ఐరోపా సంస్కృతిలో అంతర్భాగంగా మారిపోయాయి.

సిసిలీ వంటి ప్రాంతాల్లో ఈ పండుగ సందర్భంగా ప్రత్యేక బలిపీఠాలను ఏర్పాటు చేస్తారు. రకరకాల పిండివంటలు, మిఠాయిలు మరియు రొట్టెలను అలంకరించి నైవేద్యంగా సమర్పిస్తారు. జోసెఫ్ వడ్రంగి కావడంతో, వడ్రంగులకు మరియు కార్మికులకు ఆయన్ని రక్షక దైవంగా భావిస్తారు. అందుకే అనేక వృత్తి సంఘాలు ఈ రోజున ప్రత్యేక వేడుకలను నిర్వహిస్తాయి. అలంకరించిన రొట్టెలను వడ్రంగి పనిముట్ల ఆకారంలో తయారు చేయడం ఇక్కడ విశేషం. ఈ అలంకరణలు చూడటానికి ఎంతో అందంగా ఉండి భక్తులను ఆకట్టుకుంటాయి. ప్రతి ఇంటా ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది. ఆధ్యాత్మికంగా చూస్తే, జోసెఫ్ నిశ్శబ్దానికి మరియు విధేయతకు ప్రతీకగా నిలుస్తారు. గ్రంథాలలో ఆయన మాట్లాడిన మాటలు ఎక్కడా కనిపించవు, కానీ ఆయన చేసిన పనులు ఆయన గొప్పతనాన్ని చాటుతాయి. కష్టకాలంలో కుటుంబాన్ని రక్షించడం, దైవచిత్తానికి లోబడి జీవించడం వంటి లక్షణాలు ఆయనను అందరికీ ఆదర్శప్రాయుడిని చేశాయి. అందుకే ఈ పండుగ కేవలం ఒక మతపరమైన వేడుకగా మాత్రమే కాకుండా, మానవతా విలువలను పెంపొందించే రోజుగా గుర్తింపు పొందింది. మౌనంగా ఉంటూనే తన బాధ్యతలను నెరవేర్చడం ఆయనలోని గొప్ప గుణం. ఇది నేటి తరానికి ఎంతో నేర్చుకోవాల్సిన పాఠం.

ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేక తీపి పదార్థాలను తయారు చేయడం ఆయా దేశాల సంప్రదాయంలో భాగం. కుటుంబాలన్నీ ఏకమై ప్రేమాభిమానాలను పంచుకుంటూ, తండ్రి పాత్ర యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకునే ఈ దినోత్సవం సమాజంలో కుటుంబ బంధాలను బలపరుస్తుంది. కులమతాలకు అతీతంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడికి, ప్రతి తండ్రికి ఈ రోజు ఒక గొప్ప స్ఫూర్తిని అందిస్తుంది. ఈ వేడుకలు కేవలం విందు వినోదాలకే పరిమితం కాకుండా, సమాజంలో ఉన్న పేదవారిని ఆదుకోవాలనే సందేశాన్ని కూడా ఇస్తాయి. దానధర్మాలు చేయడం వల్ల పుణ్యం లభిస్తుందని భక్తులు నమ్ముతారు. మధ్య యుగాలలో ఐరోపాలో సంభవించిన కరువు కాటకాల నుండి జోసెఫ్ ప్రజలను రక్షించారని ఒక కథ ప్రాచుర్యంలో ఉంది. ఆ సమయంలో ప్రజలు ఆయనను ప్రార్థించగా, పంటలు సమృద్ధిగా పండి ఆకలి తీరిందని చెబుతారు. ఆ కృతజ్ఞతతోనే నేటికీ అనేక చోట్ల భారీ ఎత్తున అన్నదానాలు నిర్వహిస్తారు. ఆహార పదార్థాలను అందరికీ పంచడం ద్వారా సంతోషాన్ని పంచుకుంటారు. ఈ పండుగలో పసుపు మరియు తెలుపు రంగులు ఎక్కువగా కనిపిస్తాయి, ఇవి పవిత్రతకు సంకేతంగా నిలుస్తాయి. ప్రజలందరూ ఐకమత్యంతో మెలిగేలా ఈ వేడుకలు దోహదపడతాయి. ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా ఈ పండుగ ప్రాభవం ఏమాత్రం తగ్గలేదు. పట్టణాల్లో మరియు గ్రామాల్లో కూడా ప్రజలు తమ వృత్తులకు విరామం ఇచ్చి జోసెఫ్ స్మరణలో గడుపుతారు. ముఖ్యంగా కార్మికులు తమ పనిముట్లకు పూజలు చేసి, తమ జీవనోపాధిని ప్రసాదించిన దైవానికి కృతజ్ఞతలు తెలుపుకుంటారు. ఈ రోజున చేసే ప్రార్థనలు కుటుంబంలో శాంతిని, ఐశ్వర్యాన్ని కలిగిస్తాయని అందరూ విశ్వసిస్తారు. పిల్లలకు పెద్దల పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఈ వేడుకలు సాగుతాయి. ఇది ఒక తరానికి మరియు మరో తరానికి మధ్య వారధిగా పనిచేస్తుంది. ముగింపుగా చూస్తే, సెయింట్ జోసెఫ్ పండుగ అనేది ఒక పవిత్రమైన బాధ్యతను గుర్తుచేసే రోజు. నిస్వార్థంగా సేవలందించడం, కుటుంబాన్ని ప్రేమతో చూసుకోవడం మరియు వృత్తి పట్ల గౌరవం కలిగి ఉండటం ఈ పండుగ ఇచ్చే ముఖ్య సందేశం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలకు ఈ రోజు ఒక నూతన ఉత్తేజాన్ని ఇస్తుంది. ఒక సాధారణ వడ్రంగిగా ఉంటూనే ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిన జోసెఫ్ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. ఈ వేడుకలు మన సంస్కృతిలో ఉన్న మానవీయ కోణాలను మరోసారి ఆవిష్కరిస్తాయి.

# ఉమెన్స్ లీడర్షిప్ ఎక్సెలెన్స్ అవార్డు అందుకున్న షేక్ షబానా




మార్కాపురం మన గలం : ఇటీవల హైదరాబాదులోని షి సెలబ్రేట్ హేర్ 2026 పేరుతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో లియోస్ క్లబ్ ఆధ్వర్యంలో బిజెపి మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు నేషనల్ ఉమెన్ సెల్ వైస్ చైర్మన్ షేక్ షబానా కు ఘన సత్కారం దక్కింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన మహిళలకు ప్రత్యేకించి అవార్డులను ప్రధానం చేశారు లియోస్ క్లబ్ సభ్యులు. మార్కాపురం మరియు పరిసర ప్రాంతాలలో షేక్ షబానా చేసిన సేవలను, నాయకత్వాన్ని, కృషి మరియు ప్రతిభను గుర్తించిన లియోస్ క్లబ్ సభ్యులు డాక్టర్ సాభా ఫాతిమా ప్రత్యేక ఆహ్వానం పంపి హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఉమెన్ లీడర్షిప్ ఎక్సలెన్స్ అవార్డును అందించారు షేక్ షబానాకు. ఈ సందర్భంగా షేక్ షభానా మాట్లాడుతూ మానవసేవే మాధవసేవని భావించిన నేను సాటి మనుషులకు ఉపకారం చేయడం నాకు ఎంతో ఇష్టమని అన్నారు. నా సేవలను గుర్తించిన లియోస్ క్లబ్ నాకు ఈ అవార్డును అందించడం నాకు ఎంతో ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ గౌరవాన్ని దక్కించిన లియోస్ క్లబ్ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు. ఇలాంటి ప్రోత్సాహం నాకు ఇంకా మంచి సేవ చేయడానికి ప్రేరణ ఇస్తుందని అన్నారు. అవార్డును అందించిన లియోస్ క్లబ్ వ్యవస్థాపకులు కె రాకేష్, డాక్టర్ సాబా ఫాతిమా మరియు ఇతర సభ్యులకు నిర్వాహకులకు కృతజ్ఞతలు చెప్పారు షేక్ షబానా.

# దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి





మన గళం కోడుమూరు: కోడుమూరు టౌన్ నందు గల ఆర్టిసి బస్టాండ్ లో దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్గించే దివ్యాంగ శక్తి పథకాన్ని ప్రారంభించిన కోడుమూరు మీఖా శ్రీ బొగ్గుల దస్తగిరి గారులి

ఈ సందర్భంగా మీఖా గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక గా బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.ఇందుకోసమేనా కూటమి ప్రభుత్వం 11.16 లక్షల దివ్యాంగులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ పథకం కోసం ఆర్టిసి కి 207 కోట్లను ప్రభుత్వం ఏడాదికి చెల్లెస్తుందని అన్నారు. 12.76 లక్షల దివ్యాంగులకు ఈ పథకం లబ్ది చేకూరుతుందన్నారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించే దివ్యాంగ శక్తి పథకం ప్రారంభంతో సీఎం చంద్రబాబు గారు ఇచ్చిన మరో హామీ నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపార్ట్మెంట్ సిబ్బంది వర ప్రసాద్ (డిప్యూటీ సూపరింటెండెంట్ యెమ్మిగనూరు,ఈశ్వరయ్య (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంగనీర్ కర్నూల్, మద్దయ్య కర్నూల్ బస్టాండ్ మేనేజర్, ఖ. జీ. రెడ్డి కోడుమూరు బస్టాండ్ కంట్రోలర్, విజయ్ కుమార్ అకౌంటెంట్ యెమ్మిగనూరు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొనడమైనది

# వేసవిలో గ్రామస్తులకు ఉపశమనం చలివేంద్రాన్ని సందర్శించిన డీఎల్డీవో బాలు నాయక్






మన గళం, మార్కాపురం జిల్లా : డివిజినల్ అభివృద్ధి అధికారి, గ్రామాభివృద్ధిపై అవగాహన పెద్దారవీడు మండలం పుచ్చాకాయలపల్లె గ్రామంలో ప్రజలకు సేవలందించే దిశగా గ్రామ పంచాయతీ చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రం గ్రామస్థులకు ఉపశమనం కలిగిస్తుండగా, ఆ సేవలను పరిశీలించేందుకు డివిజినల్ అభివృద్ధి అధికారి శ్రీ బాలునాయక్ గారు గ్రామాన్ని సందర్శించారు. ఇంటిపన్ను వసూళ్ల కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా శుద్ధమైన తాగునీరు అందించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ తీసుకున్న ఈ ముందడుగు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడుతోందని కొనియాడారు. వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా బాలునాయక్ గారు గ్రామస్థులతో నేరుగా మమేకమై, గ్రామాభివృద్ధికి పన్నుల సక్రమ వసూళ్లు ఎంత ముఖ్యమో వివరించారు. పన్నులు చెల్లించడం ద్వారా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతులు మెరుగుపడతాయని తెలిపారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన డెప్యూటీ ఎంపీడీవో, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో శుభ్రత, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు, పంచాయతీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు కూడా సమస్యలను ఓపిగ్గా విని పరిష్కార మార్గాలపై స్పందించడం విశేషం. మొత్తంగా, పుచ్చాకాయలపల్లె గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామాభివృద్ధికి దారితీసే మంచి ఉదాహరణగా నిలిచింది. ప్రజల భాగస్వామ్యం, అధికారుల పర్యవేక్షణ కలిసివస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

# జనసేన నాయకులు పృథ్విరాజ్ గారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

మన గళం : పెద్దారవీడు మండలం గుండంచర్ల గ్రామంలో శ్రీ వేణుతల కాటంరాజు స్వామి తిరుణాల మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజు గారి ఆదేశాల మేరకు, జనసేన నాయకులు పాకనాటి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో సుంకేసుల గ్రామంలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఎండల దృష్ట్యా స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన జాయింట్ సెక్రెటరీ చిన్న పాల్, గ్రామ నాయకులు ఆవుల శ్రీరామ్, కౌలురి నాగేశ్వరావు, కౌలురి సహదేవుడు, బొల్లావారం మళ్ళీ, తంగారపు నాగార్జున తదితర జనసేనకులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం జనసేన పార్టీ చేసిన ఈ కృషితో పాటు నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



# జొన్న జావ.. పోషకాల గని

**- సంప్రదాయ ఆహారంలో ఆరోగ్య రహస్యం - తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు**



మన గళం, ఆరోగ్యం : జొన్న జావ లేదా జొన్న అంబలి అనేది పూర్వకాలం నుంచి తెలుగు ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న ఆరోగ్యకరమైన సంప్రదాయ పానీయం. శరీరానికి అవసరమైన అనేక పోషకాలు ఇందులో సమృద్ధిగా ఉండటంతో దీన్ని "పోషకాల గని"గా ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. జొన్నల్లో ఫైబర్, ప్రోటీన్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, విటమిన్ బీ సమూహానికి చెందిన పోషకాలు పుష్కలంగా ఉండటం వల్ల శరీరానికి శక్తి, ఆరోగ్యం అందుతాయి. తక్కువ ఖర్చుతో ఇంట్లోనే సులభంగా తయారుచేసుకునే ఈ జావను ప్రతిరోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. జొన్న జావ శరీరానికి తక్షణ శక్తిని అందించడంతో పాటు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా రాత్రంతా పులియబెట్టిన తర్వాత ఇందులో మంచి బ్యాక్టీరియా ఏర్పడి ప్రోబయోటిక్ లక్షణాలు పెరుగుతాయి. ఇవి కడుపు ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. క్రమం తప్పకుండా జొన్న అంబలిని తీసుకోవడం వల్ల శరీరంలోని చెడు బ్యాక్టీరియాను తగ్గించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి జొన్న జావ మంచి ఆహారంగా భావిస్తున్నారు. ఇందులో ఉండే అధిక ఫైబర్ కారణంగా ఎక్కువసేపు ఆకలి అనిపించదు. దీంతో అధికంగా తినే అలవాటు తగ్గి బరువు నియంత్రణలో ఉంటుంది. అలాగే మధుమేహం ఉన్నవారికి కూడా ఇది ఉపయోగకరమైన ఆహారంగా భావిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో ఇది సహాయపడుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎముకల బలానికి అవసరమైన కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు కూడా ఇందులో ఉండటం ప్రత్యేకత. వేసవి కాలంలో జొన్న జావ శరీరానికి చలవను అందించి అలసటను తగ్గిస్తుంది. జొన్న పిండి, నీరు, మజ్జిగతో కేవలం ఐదు నిమిషాల్లో తయారయ్యే ఈ పానీయం శక్తివంతమైన అల్పాహారంగా పనిచేస్తుంది. దీనిలో ఉల్లిపాయ ముక్కలు, కరివేపాకు, కొత్తిమీర కలిపి తీసుకుంటే రుచి మరింత పెరుగుతుంది. ఉదయాన్నే జొన్న జావ తాగితే టిఫిన్ అవసరం లేకుండా శరీరానికి కావలసిన శక్తి అందుతుందని నిపుణులు సూచిస్తున్నారు. సంప్రదాయ ఆహారాన్ని తిరిగి మన జీవనశైలిలోకి తీసుకురావడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వారు చెబుతున్నారు.

# నడక, సైక్లింగ్‌తో ఆరోగ్యం పర్యావరణానికి మేలు





**- వ్యాయామం వాతావరణ మార్పుకు పరిష్కారం - వాహనాల వినియోగం తగ్గితే కార్బన్ ఉద్గారాలు తగ్గింపు**

మన గళం, ఆరోగ్యం : నడక, సైక్లింగ్, ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించే శారీరక వ్యాయామ కార్యక్రమాలు వాతావరణ మార్పులను తగ్గించడంలోనే కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని, సమాజంలో సమానత్వాన్ని కూడా మెరుగుపరచగలవని తాజా అధ్యయనం వెల్లడించింది. న్యూజిలాండ్‌కు చెందిన ఆక్లాండ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు రూపొందించిన "ఫిజికల్ యాక్టివిటీ అండ్ క్లైమేట్ చేంజ్ మోడల్" అనే కొత్త భావనాత్మక వ్యవస్థ ఈ అంశంపై మార్గదర్శకంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ మోడల్ వివరాలు ప్రముఖ వైద్య పరిశోధనా పత్రికల్లో ప్రచురితమయ్యాయి. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం శారీరక వ్యాయామం మరియు వాతావరణ మార్పు సమస్యలను వేర్వేరుగా కాకుండా కలిసి పరిష్కరించాల్సిన అవసరం ఉంది. ప్రజలు రోజువారీ జీవితంలో నడక, సైక్లింగ్ వంటి కార్యకలాపాలను పెంచితే వాహనాల వినియోగం తగ్గి కార్బన్ ఉద్గారాలు తగ్గుతాయి. అదే సమయంలో శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. ప్రస్తుతం ప్రజలను శారీరకంగా చురుకుగా ఉండేలా చేసే ప్రయత్నాలు సరిపోవడం లేదని పరిశోధకులు పేర్కొన్నారు. అధ్యయనం ప్రకారం హీట్‌వేవ్స్, వరదలు వంటి తీవ్ర వాతావరణ పరిస్థితులు బయటకు వెళ్లి వ్యాయామం చేయడానికి అడ్డంకిగా మారుతున్నాయి. దీంతో నడక, సైక్లింగ్ వంటి అలవాట్లు తగ్గుతున్నాయి. మరో పరిశోధనలో 68 దేశాల సమాచారాన్ని విశ్లేషించగా ధనిక దేశాల్లో సంపన్న పురుషులకు వినోదాత్మక వ్యాయామ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, పేద దేశాల్లో మహిళలకు అవి చాలా తక్కువగా ఉన్నాయని తేలింది. ఈ రెండు వర్గాల మధ్య వ్యత్యాసం సుమారు 40 శాతం వరకు ఉందని వెల్లడైంది. ఇక 200 దేశాల్లో 2004 నుంచి 2025 వరకు రూపొందించిన 661 జాతీయ విధానాలను పరిశీలించిన మరో అధ్యయనం ప్రకారం, చాలా దేశాలు శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించే విధానాలను రూపొందించినప్పటికీ వాటి అమలు మాత్రం చాలా తక్కువగా ఉంది. మొత్తం విధానాల్లో కేవలం 38.7 శాతం మాత్రమే ఆరోగ్యం, విద్య వంటి పలు శాఖలను కలిపి అమలు చేయడానికి చర్యలు తీసుకున్నాయి. నడక, సైక్లింగ్, ప్రజా రవాణా వినియోగాన్ని ప్రోత్సహించే విధానాలు ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పును తగ్గించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని పరిశోధకులు సూచిస్తున్నారు.

# బ్లాక్‌హెడ్స్ సమస్యకు సహజ పరిష్కారాలు



**- చర్మ రంధ్రాలు మూసుకుపోతే బ్లాక్‌హెడ్స్**
**- సహజ చిట్కాలతో తగ్గే అవకాశం**
**- శుభ్రత, సరైన చర్మ సంరక్షణ అవసరం**

మన గళం, ఆరోగ్యం : చాలామంది ఎదుర్కొనే సాధారణ చర్మ సమస్యల్లో బ్లాక్‌హెడ్స్ ఒకటి. ముఖ్యంగా ఆయిల్ చర్మం ఉన్నవారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ముక్కు, గడ్డం, నుదురు ప్రాంతాల్లో ఇవి ఎక్కువగా ఏర్పడతాయి. చర్మపు రంధ్రాలు అధిక ఆయిల్, మృత కణాలు, ధూళితో మూసుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. రంధ్రాల్లో చిక్కుకున్న పదార్థం గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్యకు లోనై నలుపు రంగులోకి మారడం వల్ల ఇవి కనిపిస్తాయి. ఈ పరిస్థితిని వైద్యపరంగా మొటిమల సమస్యలో భాగంగా పరిగణిస్తారు. బ్లాక్‌హెడ్స్‌ను తగ్గించడంలో కొన్ని సహజ చిట్కాలు ఉపయోగపడవచ్చు. తేనె, నిమ్మరసం మిశ్రమం చర్మానికి సహజ శుభ్రతను అందిస్తుంది. ఒక టీ స్పూన్ తేనెలో కొద్దిగా నిమ్మరసం కలిపి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో రాసి 10 నుంచి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడిగితే చర్మ రంధ్రాలు శుభ్రపడతాయి. అలాగే ముఖానికి ఆవిరి పట్టడం ద్వారా కూడా రంధ్రాల్లో ఉన్న మలినాలు బయటకు రావడానికి సహాయపడుతుంది. వేడి ఆవిరి వల్ల చర్మం మృదువుగా మారి రంధ్రాలు తెరుచుకుంటాయి. బేకింగ్ సోడా కూడా బ్లాక్‌హెడ్స్ తగ్గించడంలో సహాయపడుతుంది. కొద్దిగా బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్‌లా చేసి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో మృదువుగా రాసి ఒక నిమిషం పాటు మసాజ్ చేసి కడిగితే చర్మంపై పేరుకున్న మలినాలు తొలగిపోతాయి. అలాగే అలోవెరా జెల్ చర్మాన్ని శాంతింపజేసి తేమను అందిస్తుంది. తాజా అలోవెరా జెల్‌ను ముఖానికి రాసి కొద్దిసేపటి తర్వాత కడిగితే చర్మంలోని ఆయిల్ తగ్గి రంధ్రాలు మూసుకుపోకుండా సహాయపడుతుంది. గ్రీన్ టీ ఆకులతో చేసే మృదువైన మసాజ్ కూడా చర్మాన్ని శుభ్రంగా ఉంచడంలో ఉపయోగపడుతుంది.

# గర్భనిరోధక మాత్రలు క్యాన్సర్ ప్రమాదమా?



**- హార్మోన్లపై ప్రభావం చూపే మాత్రలు**
**- కొంతమేర ప్రమాదం కానీ తాత్కాలికమే**
**- వైద్యుల సూచనలతోనే వాడాలి**

మన గళం, ఆరోగ్యం : గర్భనిరోధక మాత్రలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. గర్భధారణను నివారించేందుకు ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగించే ఈ మాత్రలు శరీరంలోని హార్మోన్లను ప్రభావితం చేసి పనిచేస్తాయి. అయితే ఇవి నిజంగా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయా అనే అంశంపై అనేక పరిశోధనలు జరిగాయి. అందులో కొన్ని విషయాలు స్పష్టమయ్యాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించే పరిశోధనా సంస్థల నివేదికల ప్రకారం గర్భనిరోధక మాత్రలు ప్రధానంగా రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి కంబైన్డ్ మాత్రలు, ఇందులో ఈస్ట్రోజెన్ మరియు ప్రొజెస్టోజెన్ అనే రెండు హార్మోన్లు ఉంటాయి. మరొకటి మినీ మాత్రలు, ఇందులో కేవలం ప్రొజెస్టోజెన్ మాత్రమే ఉంటుంది. ఈ మాత్రలు మహిళల శరీరంలో హార్మోన్ల సమతుల్యతను మార్చి అండోత్పత్తిని నియంత్రించడం ద్వారా గర్భధారణను నివారించడంలో సహాయపడతాయి. పరిశోధనల ప్రకారం కంబైన్డ్ గర్భనిరోధక మాత్రలు తీసుకునే మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదం కొద్దిగా పెరిగే అవకాశం ఉందని సూచనలు ఉన్నాయి. అయితే ఈ ప్రమాదం ఎక్కువ కాలం కొనసాగదని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఈ మాత్రలను తీసుకోవడం ఆపిన తర్వాత కొంతకాలానికి శరీరం మళ్లీ సహజ స్థితికి చేరుకుంటుంది. దాదాపు పది సంవత్సరాల తర్వాత ఈ ప్రమాదం మాత్రలు ఎప్పుడూ వాడని వారితో సమానంగా మారుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే మరోవైపు ఈ మాత్రలు కొన్ని క్యాన్సర్ రకాల ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గర్భాశయ లోపలి పొర క్యాన్సర్ మరియు గర్భాశయ గడ్డల క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గించడంలో ఇవి ఉపయోగకరంగా ఉండొచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల గర్భనిరోధక మాత్రలను స్వయంగా వాడటం కన్నా వైద్యుల సూచనలతో మాత్రమే ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# టీ తాగితే ఆరోగ్యానికి మేలు

**శరీరానికి శక్తి ఇచ్చే పానీయం యాంటీఆక్సిడెంట్ల సమృద్ధి**



మన గళం, ఆరోగ్యం : ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ మంది ప్రతిరోజూ తాగే పానీయాల్లో టీ ఒకటి. ఉదయం లేవగానే టీ తాగడం చాలామందికి అలవాటు. సరైన పరిమితిలో టీ తీసుకుంటే శరీరానికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా టీ ఆకుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని రోగాల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. టీ తాగడం వల్ల అలసట తగ్గి శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే కేఫిన్ మెదడు చురుకుదనాన్ని పెంచి ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే గ్రీన్ టీ వంటి కొన్ని రకాల టీలు శరీరంలోని చెడు కొవ్వును తగ్గించడంలో సహాయ పడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా టీ కొంత మేర ఉపయోగపడుతుంది. టీ లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని కణాలను రక్షించి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. కొందరికి జీర్ణక్రియ మెరుగుపడటానికి కూడా టీ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా అల్లం టీ, నిమ్మ టీ వంటి రకాల టీలు జలుబు, గొంతు సమస్యల సమయంలో ఉపశమనం కలిగించవచ్చు. అయితే టీని అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ఎక్కువ కేఫిన్ తీసుకోవడం వల్ల నిద్రలేమి, ఆందోళన వంటి సమస్యలు రావచ్చు. అందువల్ల రోజుకు రెండు లేదా మూడు కప్పుల వరకు మాత్రమే టీ తాగడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. సరైన పరిమితిలో టీ తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని వారు చెబుతున్నారు.

## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఈవెంట్‌పై కేసు..




**వేద న్యూస్ డెస్క్:**

హైదరాబాద్ యూసుఫ్‌గూడలో జరిగిన ఉస్తాద్ భగత్ సింగ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ వివాదంలో చిక్కుకుంది. నిబంధనలు ఉల్లంఘించి భారీగా జన సమీకరణ చేశారనే ఆరోపణలతో ఈవెంట్ ఆర్గనైజర్‌పై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కేవలం 1,500 మందికి మాత్రమే ముందస్తు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. అయితే, వాస్తవానికి 5,000 మందికి పైగా అభిమానులు హాజరుకావడంతో పరిస్థితి అదుపుతప్పింది. సామర్థ్యానికి మించి జనసందోహం రావడంతో అక్కడ తొక్కిసలాట వంటి పరిస్థితులు నెలకొన్నాయి. ఈ భారీ జనసమీకరణ కారణంగా యూసుఫ్ గూడ, జూబ్లీహిల్స్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగే పరిస్థితి ఏర్పడిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గాను పోలీసులు సెక్షన్ 188 కింద ఈవెంట్ ఆర్గనైజర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనుమతికి మించి పాస్‌లు జారీ చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై పోలీసులు పూర్తి స్థాయి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఉగాది కానుకగా ఓటీటీలోకి ‘సీతా పయనం’..

**వేద న్యూస్ డెస్క్:**



ఉగాది పండుగ సందర్భంగా ప్రేక్షకులకు ప్రత్యేక కానుకగా మరో కొత్త సినిమా ఓటీటీలోకి రాబోతోంది. యాక్షన్ కింగ్ అర్జున్ సర్జా తన కూతురు ఐశ్వర్య అర్జున్ను హీరోయిన్‌గా పరిచయం చేస్తూ తెరకెక్కించిన సీతా పయనం ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. థియేటర్లలో మోస్తరు స్పందన పొందిన ఈ ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్, ఇప్పుడు ఓటీటీ ద్వారా మరింత మంది ప్రేక్షకులను చేరుకోవడానికి సిద్ధంగా ఉంది. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం సందర్భంగా విడుదలైన ఈ సినిమా, కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించబడింది. కథలో ప్రేమ, కుటుంబ బంధాలు, భావోద్వేగాలు మేళవించి ప్రేక్షకులకు హృద్యమైన అనుభూతిని అందించేలా తీర్చిదిద్దారు. హీరోగా నిరంజన్ నటించగా, ప్రముఖ నటులు ప్రకాశ్ రాజ్, సత్యరాజ్, కోవై సరళ, సిరి హనుమంత్, సరన్ శక్తి తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. అలాగే అర్జున్ సర్జా, ధ్రువ్ సర్జా ప్రత్యేక అతిథి పాత్రల్లో కనిపించడం అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సన్ నెక్ట్స్ సొంతం చేసుకుంది. ఉగాది సందర్భంగా మార్చి 19 నుంచి ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి తీసుకురానున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేసి ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది. ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా అందుబాటులో ఉండనుంది. ‘సీతా పయనం’ చిత్రాన్ని అర్జున్ సర్జా స్వయంగా నిర్మించడం విశేషం. తన కూతురిని హీరోయిన్‌గా నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా ఈ సినిమాను ఎంతో శ్రద్ధగా రూపొందించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. కథకు తగ్గట్టుగా సహజమైన భావోద్వేగాలు, కుటుంబ విలువలు, ప్రేమ కథను సమతుల్యంగా చూపించడానికి ప్రయత్నించారు. ఈ చిత్రానికి సంగీతాన్ని అనూప్ రూబెన్స్ అందించగా, ఆయన స్వరపరిచిన పాటలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా మెలోడీ పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. థియేటర్లలో విడుదల సమయంలో ఈ పాటలకు మంచి స్పందన లభించింది. థియేటర్లలో ఈ సినిమాను చూడలేకపోయిన వారికి ఇప్పుడు మంచి అవకాశం లభించింది. ఉగాది పండుగ రోజు కుటుంబంతో కలిసి చూసేందుకు సరైన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ‘సీతా పయనం’ నిలుస్తుందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కొత్త హీరోయిన్‌గా ఐశ్వర్య అర్జున్ నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌పై కూడా ఆసక్తి నెలకొంది. మొత్తానికి, థియేటర్లలో మోస్తరు విజయం సాధించిన ఈ చిత్రం, ఓటీటీలో మరింత ఆదరణ పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉగాది సందర్భంగా కుటుంబంతో కలిసి చూడదగిన చిత్రంగా ‘సీతా పయనం’ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది.

## హీరోయిన్ల ప్రాధాన్య చిత్రాలకు హీరోలు వెనకడుగు

**వేద న్యూస్ డెస్క్:**



బాలీవుడ్‌లో తనదైన శైలితో, బలమైన పాత్రలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన నటి తాప్సీ పన్ను తాజాగా చేసిన వ్యాఖ్యలు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా సినీ పరిశ్రమలో ఉన్న పురుషాధిక్యత, హీరోల ఆలోచనా విధానంపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ, కథానాయికలకు ఎక్కువ ప్రాధాన్యం ఉన్న సినిమాల్లో నటించేందుకు చాలా మంది హీరోలు ఆసక్తి చూపడం లేదని వెల్లడించారు. ముఖ్యంగా తాను ద్విపాత్రాభినయం చేస్తున్న ఒక సినిమా సందర్భంలో ఎదురైన అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. ఆ చిత్రానికి ముందు ఒక ప్రముఖ స్టార్ హీరోను సంప్రదించారని, కానీ కథలో హీరోయిన్ పాత్రకు అధిక ప్రాధాన్యం ఉందని తెలుసుకున్న తర్వాత ఆయన ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించాడని తాప్సీ తెలిపారు. తనతో ఇప్పటికే పని చేసిన హీరోనే అయినప్పటికీ, పాత్ర నిడివి మరియు ప్రాధాన్యం కారణంగా వెనక్కి తగ్గడం తనకు ఆశ్చర్యం కలిగించిందని చెప్పారు. ఇంకా, ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్న యువ హీరోలు కూడా హీరోయిన్ ఓరియెంటెడ్ చిత్రాల్లో నటించేందుకు పెద్దగా ముందుకు రావడం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేక్షకుల ప్రశంసలు హీరోయిన్‌కే ఎక్కువగా దక్కుతాయనే భావనతో, ఇలాంటి సినిమాల నుంచి దూరంగా ఉంటున్నారని పేర్కొన్నారు. గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాకుండా, కథా ప్రధాన చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన తాప్సీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో సమానత్వంపై మళ్లీ చర్చను రగిలిస్తున్నాయి. మహిళా పాత్రలకు సముచిత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయానికి కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి.

## రాజకీయాల్లో నటీమణులను లాగొద్దు..
## మంచు విష్ణు ఘాటు స్పందన

**వేద న్యూస్ డెస్క్:**



తమిళనాడు రాజకీయాల్లో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలు సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా స్టార్ హీరో విజయ్ సొంత రాజకీయ పార్టీ ప్రారంభించిన తర్వాత ఆయన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ఆరోపణలు వివాదాలకు దారితీస్తున్నాయి. విజయ్ వ్యక్తిగత జీవితంపై, ఆయన భార్యతో విడాకుల వ్యవహారం, అలాగే ప్రముఖ నటి త్రిషతో సంబంధం ఉందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం మరింత కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే సీనియర్ నటి ఖుష్బూ సుందర్ స్పందిస్తూ త్రిషకు మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వివాదంపై నటుడు మంచు విష్ణు కూడా ఘాటుగా స్పందించారు. రాజకీయ కథనాల్లోకి నటీమణులను లాగడం అత్యంత అసభ్యకరమని ఆయన వ్యాఖ్యానించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం సినీ తారల వ్యక్తిగత జీవితాలను ఉపయోగించడం సరికాదని స్పష్టం చేశారు. నటీనటులు కేవలం తెరపై కనిపించే పాత్రలే కాకుండా, వారికి కూడా భావోద్వేగాలు, గౌరవం ఉంటాయని విష్ణు పేర్కొన్నారు. వారి జీవితాల్లో ఒక ప్రైవేట్ స్పేస్ ఉంటుందని, దానిని గౌరవించడం సమాజ బాధ్యత అని అన్నారు. నటీనటులకు కుటుంబాలు, సామాజిక స్థానం ఉంటాయని గుర్తు చేస్తూ, వారి ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడం నాగరికతకు విరుద్ధమని విమర్శించారు. ముఖ్యంగా మహిళల విషయంలో మరింత సంయమనం పాటించాలని ఆయన సూచించారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ, అవి మహిళల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఉండకూడదని హితవు పలికారు. వార్తల కోసం నటీమణులను బలిపశువులుగా మార్చడం తగదని అన్నారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు గౌరవప్రదమైన స్థానం ఉందని గుర్తుచేసిన మంచు విష్ణు, అలాంటి దేశంలో రాజకీయ ప్రయోజనాల కోసం మహిళలను అవమానాలకు గురిచేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. “మనం మరింత మెరుగ్గా ప్రవర్తిద్దాం” అంటూ సమాజానికి, రాజకీయ వర్గాలకు ఆయన పిలుపునిచ్చారు.

## అందంతో ఆకట్టుకుంటున్న ‘లిటిల్ హార్ట్స్’ బ్యూటీ..



**వేద న్యూస్ డెస్క్:**

షార్ట్ ఫిల్మ్స్ నుంచి సినీరంగంలోకి అడుగుపెట్టి, ఒక్క సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించిన నటి శివాని నాగారం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ‘లిటిల్ హార్ట్స్’ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన ఈ ముద్దుగుమ్మ, తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల విడుదలైన ఆమె లేటెస్ట్ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సింపుల్ లుక్స్‌లోనే ఆకట్టుకునే ఈ బ్యూటీ, స్టైలిష్ అవుట్‌ఫిట్స్‌తో ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తోంది. గ్లామర్‌తో పాటు సహజమైన అందంతో కూడా ఆమె ప్రత్యేకంగా కనిపిస్తోంది. ‘లిటిల్ హార్ట్స్’ తర్వాత హే బలవంత్ సినిమాలో నటించిన శివాని, నటిగా తన కెరీర్‌ను స్థిరంగా ముందుకు తీసుకెళ్తోంది. గతంలో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 2024లో మంచి అరంగేట్రం చేసానని, 2025 నాటికి మంచి ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నానని, 2026లో పూర్తి కమర్షియల్ హీరోయిన్‌గా మారాలని లక్ష్యంగా పెట్టుకున్నానని తెలిపింది. సినిమాల ఎంపికలో “క్వాలిటీ ఓవర్ క్వాంటిటీ” అనే సిద్ధాంతాన్ని పాటిస్తానని ఆమె స్పష్టం చేసింది. ఎక్కువ సినిమాలు చేయడం కంటే, మంచి కంటెంట్ ఉన్న చిత్రాల్లో నటించడం ముఖ్యం అని ఆమె అభిప్రాయపడింది. ఇక తన సహనటుడు సుహాస్ గురించి కూడా శివాని ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ‘అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్’ సమయంలో సుహాస్ తనకు ఎంతో సహాయం చేశాడని, ఇండస్ట్రీలో చాలా సపోర్టివ్ వ్యక్తిగా ఆయనను భావిస్తున్నానని చెప్పింది. మరోసారి ఆయనతో కలిసి పని చేయడం తనకు చాలా ప్రత్యేకమని వెల్లడించింది. మొత్తానికి, నటిగా మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా తనదైన స్టైల్‌తో ఆకట్టుకుంటున్న శివాని నాగారం, ఇప్పుడు యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంటోంది. ప్రస్తుతం ఆమె లేటెస్ట్ పిక్స్, కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి.

## ‘డ్యూన్ పార్ట్ త్రీ’ టీజర్ విడుదల




**వేద న్యూస్ డెస్క్ :**

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న డ్యూన్: పార్ట్ త్రీ టీజర్ ట్రైలర్ విడుదలై సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ప్రముఖ దర్శకుడు డెనిస్ విల్లెనూవ్ తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రం, రచయిత ఫ్రాంక్ హెర్బర్ట్ రచించిన ‘డ్యూన్ మెస్సయ్య’ నవల ఆధారంగా రూపొందుతోంది. ఈ కథలో ప్రధాన పాత్ర అయిన పాల్ అట్రిడీస్ ప్రయాణం, రెండో భాగం ముగిసిన చోటు నుంచే కొనసాగనుంది. చక్రవర్తిగా బాధ్యతలు చేపట్టిన పాల్ తన అధికారాన్ని ఎలా నిలబెట్టుకుంటాడు? విశ్వవ్యాప్తంగా తలెత్తే యుద్ధాలను ఎలా ఎదుర్కొంటాడు? అనే అంశాలు ఈ చిత్రంలో ప్రధానంగా నిలుస్తాయి. ఈ పాత్రలో తిమోతీ చాలమెట్ మరోసారి మెప్పించనున్నాడు. టీజర్‌లో చూపించిన అరాకిస్ గ్రహం విజువల్స్, యుద్ధ సన్నివేశాలు అద్భుతంగా ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా భారీ స్థాయిలో రూపొందించిన యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. జెండయా, ఫ్లోరెన్స్ పగ్, అన్యా టేలర్-జోయ్ వంటి స్టార్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. అలాగే, ప్రఖ్యాత సంగీత దర్శకుడు హన్స్ జిమ్మెర్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన సంగీతం సినిమాకు మరింత గంభీరతను తీసుకొచ్చింది. మొత్తానికి, విజువల్స్, యాక్షన్, సంగీతం కలిసి ఈ టీజర్‌ను హాలీవుడ్ స్థాయిలో మరో భారీ అనుభూతిగా మార్చాయి. సునామీ సృష్టించడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## ఓటీటీలో దడపుట్టించే హారర్ థ్రిల్లర్..
## ‘ఫోర్త్ ఫ్లోర్’ స్ట్రీమింగ్ రెడీ

**వేద న్యూస్ డెస్క్:**




హారర్ థ్రిల్లర్ సినిమాలను ఇష్టపడే ప్రేక్షకులకు మరో ఆసక్తికరమైన చిత్రం ఓటీటీలోకి రాబోతోంది. తమిళంలో ఇటీవల విడుదలైన ఫోర్త్ ఫ్లోర్ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. సైకాలజికల్ మిస్టరీ హారర్ జోనర్‌లో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో విడుదలై నెల కూడా తిరగకుండానే ఓటీటీలోకి రావడం విశేషం ఈ చిత్రాన్ని దర్శకుడు సుందరపాండి తెరకెక్కించగా, రాజా నిర్మించారు. ప్రధాన పాత్రల్లో ఆరి అర్జునన్, దీప్సిక, పవిత్ర నటించారు. ఫిబ్రవరి 27న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకుల్లో మిస్టరీ ఎలిమెంట్స్‌తో మంచి ఆసక్తిని రేకెత్తించింది. ఈ సినిమా డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ సన్ నెక్ట్స్ సొంతం చేసుకుంది. మార్చి 20 నుంచి ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. అంటే మరికొన్ని రోజుల్లోనే ఈ హారర్ థ్రిల్లర్ ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది. కథ విషయానికి వస్తే, ధీరన్ అనే యువకుడికి అనూ నుంచి ఒక రోజు కాల్ వస్తుంది. గతంలో తనతో ప్రేమలో ఉన్న ఆమెను కలవడానికి చెన్నైకి వెళ్తాడు. కానీ అనూ చెప్పిన సమయానికి రాకపోవడంతో, అతను ఒక అపార్ట్‌మెంట్‌లోని ‘ఫోర్త్ ఫ్లోర్’లో ఉండాల్సి వస్తుంది. అక్కడి నుంచి అతని జీవితంలో విచిత్రమైన సంఘటనలు ప్రారంభమవుతాయి.ఆ ఫ్లోర్‌లో ఎదురయ్యే అప్రకృత అనుభవాలు, భయానక పరిణామాలు అతన్ని గందరగోళానికి గురిచేస్తాయి. ఈ సంఘటనల వెనుక ఉన్న నిజం ఏమిటి? అనూ ఎందుకు అతన్ని అక్కడికి పిలిచింది? అనే ప్రశ్నలకు సమాధానమే సినిమా కథలో ప్రధాన ఆసక్తికర అంశం.

# సంజు వల్లే భారత్ ప్రపంచకప్ గెలిచింది
## రికీ పాంటింగ్ ప్రశంసలు



మెల్బోర్న్, మార్చి 19, 2026 మన గళం :టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా సాధించిన చారిత్రాత్మక విజయం వెనుక స్టార్ బ్యాటర్ సంజు శాంసన్ కీలక పాత్ర పోషించాడని ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం రికీ పాంటింగ్ ప్రశంసల వర్షం కురిపించారు. టోర్నీలో దక్షిణాఫ్రికా చేతిలో ఎదురైన ఓటమి తర్వాత, క్లిష్ట పరిస్థితుల్లో సంజును తుది జట్టులోకి తీసుకోవడం మాస్టర్ స్ట్రోక్ అని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో కిందకు పంపి, సంజు శాంసన్‌తో ఇన్నింగ్స్ ఆరంభింపజేయడం వంటి సాహసోపేతమైన నిర్ణయాలే భారత్‌ను వరుసగా రెండోసారి (మొత్తంగా మూడోసారి) ప్రపంచ విజేతగా నిలిపాయని పాంటింగ్ విశ్లేషించారు. సంజుపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఉంచిన నమ్మకాన్ని అతను వంద శాతం నిలబెట్టుకున్నాడని, వరుసగా మూడు హాఫ్ సెంచరీలు బాది 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డు గెలుచుకోవడం అసాధారణమని ఆయన కొనియాడారు. కేవలం టీ20ల్లోనే కాకుండా, ఐసీసీ ఈవెంట్లలో భారత్ ప్రస్తుతం అజేయమైన శక్తిగా ఎదుగుతోందని పాంటింగ్ పేర్కొన్నారు.

# ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో భారత హవా




దుబాయ్ మార్చి 19, 2026 మన గళం : ఐసీసీ తాజాగా ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు తమ ఆధిపత్యాన్ని చాటుకున్నారు. ప్రపంచ అత్యుత్తమ టాప్-5 వన్డే బ్యాటర్ల జాబితాలో ముగ్గురు టీమ్ ఇండియా ఆటగాళ్లు చోటు సంపాదించుకోవడం విశేషం. ఈ ఫార్మాట్‌లో కివీస్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, రన్ మెషిన్ విరాట్ కోహ్లీ రెండో ర్యాంకును కైవసం చేసుకున్నారు. టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ నాలుగో స్థానంలో, యువ సంచలనం శుభ్‌మన్ గిల్ ఐదో స్థానంలో నిలిచారు. బౌలింగ్ విభాగంలో భారత్ తరపున కుల్దీప్ యాదవ్ ఒక్కరే టాప్-10లో చోటు దక్కించుకుని ఎనిమిదో ర్యాంకులో కొనసాగుతున్నారు. మరోవైపు, టీ20 ర్యాంకింగ్స్‌లో కూడా భారత ఆటగాళ్లు సత్తా చాటుతున్నారు. టీ20 బ్యాటింగ్ విభాగంలో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్ మొదటి రెండు స్థానాల్లో జైత్రయాత్ర కొనసాగిస్తున్నారు. యువ ఆటగాడు తిలక్ వర్మ ఆరో స్థానానికి ఎగబాకగా, సంజు శాంసన్ 21వ ర్యాంకుకు చేరుకున్నారు. బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని టాప్-5లోకి ప్రవేశించగా, వరుణ్ చక్రవర్తి రెండో స్థానంలో నిలిచారు. ఆల్‌రౌండర్ల జాబితాలో హార్దిక్ పాండ్యా రెండో స్థానంలో కొనసాగుతున్నారు. జట్ల పరంగా చూస్తే, భారత్ వన్డే మరియు టీ20 ఫార్మాట్లలో నంబర్ వన్ స్థానంలో ఉండగా, టెస్టుల్లో నాలుగో స్థానంలో నిలిచింది.

## బుమ్రా కాంట్రాక్ట్‌పై బీసీసీఐ పునరాలోచన



ముంబై, మార్చి 19, 2026 మన గళం : టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వార్షిక కాంట్రాక్ట్ విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఇటీవల బోర్డు ప్రకటించిన కొత్త కాంట్రాక్ట్ జాబితాలో 'ఏ ప్లస్' కేటగిరీని పూర్తిగా తొలగించడంతో, అన్ని ఫార్మాట్లలో కీలక ఆటగాడైన బుమ్రా ఆర్థికంగా నష్టపోతున్నారనే చర్చ మొదలైంది. గతంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలతో పాటు ఏ ప్లస్ కేటగిరీలో ఉండి రూ. 7 కోట్లు అందుకున్న బుమ్రా, ప్రస్తుతం ఏ గ్రేడ్‌కు పరిమితం కావడంతో ఏడాదికి రూ. 5 కోట్లు మాత్రమే పొందనున్నారు. దీనివల్ల ఆయన సుమారు రూ. 2 కోట్ల ఆదాయాన్ని కోల్పోతున్నారు. బుమ్రా లాంటి మ్యాచ్ విన్నర్ ఇలా నష్టపోవడంపై సర్వత్రా విమర్శలు రావడంతో, బీసీసీఐ ఈ అంశాన్ని పునరాలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బుమ్రా కోల్పోతున్న రూ. 2 కోట్లను ప్రత్యేక పరిహారం రూపంలో చెల్లించేందుకు బోర్డు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రాతో పాటు టీ20 ఫార్మాట్ వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ కాంట్రాక్ట్ మొత్తాన్ని కూడా పెంచే యోచనలో బీసీసీఐ ఉంది. ప్రస్తుతం గ్రేడ్-సి లో ఉండి కేవలం రూ. 1 కోటి అందుకుంటున్న అక్షర్ ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని ఆయనను ఉన్నత గ్రేడ్‌కు ప్రమోట్ చేసే అవకాశం ఉంది. అయితే, ఈ మార్పులపై బీసీసీఐ నుండి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# ఐపీఎల్‌లో ఫ్రాంచైజీల అమ్మకం జోరు..
## ఆర్‌సీబీ, రాజస్థాన్ కోసం భారీ పోటీ




హైదరాబాద్, మార్చి 19, 2026 మన గళం :
ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన క్రికెట్ లీగ్‌లలో ఒకటైన ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఫ్రాంచైజీల కొనుగోలు, అమ్మకాలపై భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరియు రాజస్థాన్ రాయల్స్ జట్ల అమ్మకం ప్రక్రియలు చివరి దశకు చేరుకోవడంతో వ్యాపార వర్గాల్లో ఉత్కంఠ పెరిగింది. అత్యంత విలువైన ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కోసం గట్టి పోటీ నెలకొంది. దాదాపు రెండు బిలియన్ అమెరికన్ డాలర్లు (సుమారు పదహారు వేల ఆరు వందల కోట్లు రూపాయలు) విలువతో ఈ ఒప్పందం పూర్తయ్యే అవకాశముందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. స్వీడన్‌కు చెందిన ప్రైవేట్ పెట్టుబడి సంస్థ ఈక్యూటీ ప్రధాన పోటీదారుగా నిలవగా, మరోవైపు మణిపాల్ ఆసుపత్రుల అధినేత రంజన్ పాయ్, అమెరికాకు చెందిన పెట్టుబడి సంస్థ కోల్‌బర్గ్ క్రావిస్ రాబర్ట్స్ అండ్ కంపెనీ, సింగపూర్‌కు చెందిన టెమాసెక్ హోల్డింగ్స్ కలిసి ఒక కన్సార్టియంగా బిడ్ దాఖలు చేసినట్లు సమాచారం. గతంలో గ్లేజర్ కుటుంబం మరియు ఆదార్ పూనావాలా కూడా ఆసక్తి చూపినప్పటికీ చివరికి రేసు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ జట్టును కలిగి ఉన్న డియాజియో సంస్థ ఈ నెల ముప్పై ఒకటో తేదీ నాటికి ఒప్పందం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదిలా ఉంటే మరోవైపు రాజస్థాన్ రాయల్స్ జట్టు అమ్మకానికి కూడా రంగం సిద్ధమైంది. ఈ జట్టును కొనుగోలు చేసేందుకు పలువురు దిగ్గజ సంస్థలు బిడ్లు దాఖలు చేసినట్లు సమాచారం. ముఖ్యంగా ఆదిత్య బిర్లా గ్రూప్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాకు చెందిన డేవిడ్ బ్లిట్జర్‌తో కలిసి ఈ గ్రూప్ ఒక కన్సార్టియంగా బిడ్ పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ జట్టుకు ఒక బిలియన్ పది కోట్ల నుంచి ఒక బిలియన్ ముప్పై ఐదు కోట్ల అమెరికన్ డాలర్ల మధ్య ఆఫర్లు వచ్చినట్లు సమాచారం. మొదట మెజారిటీ వాటాను మాత్రమే విక్రయించాలని భావించిన యాజమాన్యం, ఇప్పుడు పూర్తి అమ్మకానికి కూడా సిద్ధమైందని తెలుస్తోంది. ఈ ప్రక్రియను రైన్ గ్రూప్ పర్యవేక్షిస్తోంది. ఆసక్తికరంగా ఈ రెండు జట్ల అమ్మకాలకూ మార్చి ముప్పై ఒకటో తేదీనే తుది గడువుగా నిర్ణయించడంతో ఐపీఎల్ వర్గాల్లో ఉత్కంఠ మరింత పెరిగింది.

## ఐపీఎల్ 2026 కోసం సీఎస్‌కే వ్యూహం




చెన్నై, మార్చి 19, 2026 మన గళం :ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఐదుసార్లు టైటిల్‌ను ముద్దాడిన చెన్నై సూపర్ కింగ్స్ , ఇప్పుడు సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. గత సీజన్లలో ఎదురైన వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్న మేనేజ్‌మెంట్, ఈసారి అనుభవంతో పాటు యువతకు పెద్దపీట వేయాలని నిర్ణయించుకుంది. 2026 సీజన్ కోసం జట్టులో భారీ మార్పులు చేస్తూ, ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసిరేందుకు సిద్ధమైంది. జట్టులో లెజెండరీ ఆటగాడు ఎంఎస్ ధోనీ, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మరియు యువ సంచలనం ఆయుష్ మాత్రే మినహా మిగతా స్థానాల్లో యువ ఆటగాళ్లనే ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. జట్టును సమతుల్యం చేస్తూనే, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఎంపికలు జరిగాయి. ముఖ్యంగా ఫీల్డింగ్ మరియు వేగవంతమైన బ్యాటింగ్ విభాగాల్లో మెరుగైన ప్రదర్శన కనబరిచే యువతను జట్టులోకి తీసుకున్నారు.

## ఓపెనర్‌గా కేఎల్ రాహుల్?



న్యూఢిల్లీ, మార్చి 19, 2026 మన గళం :
ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి కౌంట్‌డౌన్ మొదలైన వేళ, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. టీమ్ ఇండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఈసారి ఢిల్లీ తరపున ఓపెనర్‌గా బరిలోకి దిగడం దాదాపు ఖాయమైంది. గత సీజన్‌లో మిడిల్ ఆర్డర్‌లో ఆడిన రాహుల్, చివరి కొన్ని మ్యాచ్‌ల్లో ఓపెనర్‌గా వచ్చి గుజరాత్ టైటాన్స్‌పై అద్భుతమైన సెంచరీ (65 బంతుల్లో 112 పరుగులు) సాధించారు. ఈ ప్రదర్శనను దృష్టిలో ఉంచుకుని, అతడిని శాశ్వత ఓపెనర్‌గా పంపాలని మేనేజ్మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కేఎల్ రాహుల్ తన ఐపీఎల్ కెరీర్‌లో సాధించిన 5,222 పరుగులలో సింహభాగం (4,418 పరుగులు) ఓపెనర్‌గానే సాధించడం గమనార్హం.ఈ పరిణామంపై టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ మొహమ్మద్ కైఫ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ.. రాహుల్ తన సహజ సిద్ధమైన దూకుడును ప్రదర్శించగలడని కైఫ్ విశ్లేషించారు. అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు ఈసారి బెన్ డకెట్, పాతుమ్ నిస్సంక వంటి ఆటగాళ్లను కూడా కలిగి ఉంది. వీరికి తోడుగా రాహుల్ ఇన్నింగ్స్ ఆరంభిస్తే జట్టుకు భారీ స్కోర్లు ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. ఏప్రిల్ 1న లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగే మ్యాచ్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ తమ ప్రస్థానాన్ని ప్రారంభించనుంది.

## రోహిత్ అభిమానులకు అదిరిపోయే న్యూస్




ముంబై, మార్చి 19, 2026 మన గళం :
ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు ముంబై ఇండియన్స్ అభిమానులకు, ముఖ్యంగా రోహిత్ శర్మ ఫ్యాన్స్‌కు ఆ జట్టు హెడ్ కోచ్ మహేల జయవర్ధనే తీపి కబురు అందించారు. ఈ ఏడాది సీజన్‌లో రోహిత్ శర్మను 'ఇంపాక్ట్ ప్లేయర్'గా పరిమితం చేసే ఆలోచన లేదని, అతను పూర్తిస్థాయి ఆటగాడిగా మైదానంలో ఉంటాడని జయవర్ధనే స్పష్టం చేశారు. గత సీజన్‌లో చిన్న చిన్న గాయాల కారణంగా రోహిత్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఉపయోగించాల్సి వచ్చిందని, కానీ ఈసారి అతను పూర్తి ఫిట్‌నెస్‌తో, ఎంతో నిబద్ధతతో కనిపిస్తున్నాడని కోచ్ కొనియాడారు. శిక్షణా శిబిరం తొలి రోజే జట్టుతో చేరిన రోహిత్, నెట్స్‌లో ముమ్మరంగా శ్రమిస్తూ పాత 'హిట్ మ్యాన్'ను గుర్తు చేస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 28 నుండి ప్రారంభం కానున్న ఐపీఎల్ 2026లో తొలి మ్యాచ్ బెంగళూరు, హైదరాబాద్ జట్ల మధ్య జరగనుంది. ముంబై ఇండియన్స్ తన తొలి పోరులో మార్చి 29న కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది. జట్టులో ఎక్కువ మంది ఆల్‌రౌండర్లు ఉన్నప్పటికీ, మ్యాచ్ పరిస్థితులను బట్టి ఇంపాక్ట్ ప్లేయర్లను రొటేట్ చేస్తామని, అయితే రోహిత్ మాత్రం వీలైనంత ఎక్కువ సమయం మైదానంలోనే ఉండి జట్టును నడిపిస్తాడని జయవర్ధనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఫిట్‌నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించిన కొత్త తరం రోహిత్‌ను ఈ సీజన్‌లో చూడబోతున్నామని కోచ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి

Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP.
Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.